'జన నాయగన్' విషయంలో విజయ్ కీలక నిర్ణయం

వచ్చే నెల విడుదల కాబోతున్న 'జన నాయగన్' సినిమా టైటిల్స్ లో ముఖ్యమంత్రి విజయ్ అని వేయాలని భావించిన చిత్ర బృందం దళపతి అనే ట్యాగ్ లైన్ నే కొనసాగించాలని చెప్పిన విజయ్

తమిళనాడు రాజకీయాల్లో సంచలన విజయం సాధించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలకు సిద్ధమవుతోంది. ఎన్నికలకు ముందే తెర కెక్కిన ఈ చిత్రం, రకరకాల కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ సినిమా వచ్చే నెల విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. విజయ్ ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్నందున, 'జన నాయగన్' సినిమాలో ఆయన పేరుకు ముందు ఎప్పటి నుంచో వస్తున్న 'దళపతి' అనే బిరుదుకు బదులుగా 'ముఖ్యమంత్రి విజయ్' అని వేయాలని చిత్ర బృందం భావించింది. అయితే, ఈ ప్రతిపాదనను సీఎం విజయ్ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. సినిమా రంగంలో తనను అంతటి వాడిని చేసిన ప్రేక్షకులకు, అభిమానులకు గౌరవమిస్తూ.. ఎప్పటిలాగే 'దళపతి' అనే ట్యాగ్ లైన్‌నే కొనసాగించాలని ఆయన నిర్మాతలకు స్పష్టం చేసినట్లు సమాచారం.

రాజకీయ హోదాను దృష్టిలో ఉంచుకుని సినిమాలో ఆయన ఇంట్రడక్షన్ సీన్లను లేదా కొన్ని డైలాగులను మార్చాలని మొదట అనుకున్నప్పటికీ, కథా గమనం దెబ్బతినకూడదనే ఉద్దేశంతో ఆ మార్పులు కూడా వద్దని విజయ్ వారించినట్లు సమాచారం. దీంతో ఈ వార్త ప్రస్తుతం కోలీవుడ్, సోషల్ మీడియా సర్కిల్స్‌లో విపరీతంగా వైరల్ అవుతోంది. పొలిటికల్ ఇమేజ్ కోసం కాకుండా, సినిమాను సినిమాగా మాత్రమే చూడాలనే ఆయన నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

నేటి యువతకు లవ్, రిలేషన్ అంటే ఏమిటో తెలియదు: తమన్నా

ప్రేమ అనేది ఒక్కసారి మాత్రమే పుట్టేది కాదన్న తమన్నా
ఒక వ్యక్తిని పూర్తిగా ప్రేమిస్తే వారిక పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని వ్యాఖ్య.. మన భావాలను బలవంతంగా ప్రేమించిన వారిపై రుద్దకూడదన్న తమన్నా

హీరోయిన్ తమన్నా భాటియా నేటితరం యువతకు ప్రేమ, బంధాల (రిలేషన్స్) పై సరికొత్త లెక్చర్లు ఇస్తూ వార్తల్లో నిలిచారు. ముఖ్యంగా నటుడు విజయ్ వర్మతో బ్రేకప్ అయినప్పటి నుంచి ఆమె సమయం దొరికినప్పుడల్లా ప్రేమకు సంబంధించిన తన వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అసలు వీరిద్దరి బంధం పెళ్లి వరకు వెళుతుందని అందరూ అనుకుంటే, ఎందుకు సడన్‌గా విడిపోయింది, తమన్నాను విజయ్ వర్మ ఏమైనా అనుమానించారా లేదా మరేదైనా కారణం ఉందా అనే విషయాలను ఇప్పటివరకు ఈ జంట అధికారికంగా బయటపెట్టనప్పటికీ, తాజాగా తమన్నా చేసిన వ్యాఖ్యలు వారి బ్రేకప్ కారణాలపై పలు అనుమానాలకు తావిచ్చేలా ఉన్నాయి. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ అనేది ఒక్కసారి మాత్రమే కాదు, పలుమార్లు పుట్టవచ్చని మరియు అదే నిజమైన ప్రేమ అని వ్యాఖ్యానించారు. నేటితరం యువతకు లవ్, రిలేషన్ అంటే సరిగ్గా తెలియక గందరగోళానికి గురవుతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తిని నిజంగా ప్రేమించాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, మన భావాలను వారిపై బలవంతంగా రుద్దడం ద్వారా ప్రేమను నిరూపించుకోలేమని స్పష్టం చేశారు. ప్రేమ అనేది కేవలం ఒకే ఒకసారి కలిగే అనుభవం కాదని, అది జీవితంలో అనేకసార్లు జరగాల్సిన ప్రేరణ అని పేర్కొంటూ, ఇది బహిరంగంగా హావభావాల ద్వారా వ్యక్తపరిచేది కాదని, అంతర్లీనంగా పుట్టే ఒక భావోద్వేగమని తమన్నా వివరించారు. ఆమె చెబుతున్న ఈ మాటలను బట్టి చూస్తే, ప్రేమ విషయంలో ఆమె వ్యక్తిగత స్వేచ్ఛకు ఎంతగా ప్రాధాన్యత ఇస్తుందో అర్థమవుతోంది.

విడాకులు వచ్చే వరకూ నేను సినిమాల్లో నటించలేను: జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు.''ఈ ప్రెస్‌మీట్‌లో కొన్ని విషయాలు ప్రత్యక్షంగా నా అభిమానులతో చెప్పాలనుకుంటున్నాను. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. ముందుగా మీకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బంది పెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు''. ''నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు'' అని బాధపడ్డారు.కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు. దానికి ఎంత సమయం పడుతుందో తెలియదని.. కానీ, అంతా మంచే జరుగుతుందని అన్నారు.



అప్పుడే ఓటీటీ ఎంట్రీకి రెడీ అయిన సతీ లీలావతి

దేవ్ మోహన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం "సతి లీలావతి". తాతినేని సత్య దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం మే 8న విడుదలైంది. పెద్దగా అంచనాలు లేకుండా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇక విడుదలైన రెండు వారాల్లోపే ఈ సినిమా ఓటీటీ ఎంట్రీకి సిద్ధమైంది. తాజాగా దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ హక్కులను సన్ నెక్స్ట్ సంస్థ సొంతం చేసుకుంది. అందులో భాగంగా మే 20 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానున్నట్లు సంస్థ ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన ఈ సినిమా ఓటీటీ ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి. నరేష్, వీటీవీ గణేష్ ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి మిక్కీ జె. మేయర్ సంగీతాన్ని అందించాడు.

రఫ్ఫాడించేశారు..

'పెద్ది' ట్రైలర్ డైలాగ్ లీక్ చేసిన చిరంజీవి

హైదరాబాద్: ఎంత ఊహించుకున్నా.. దాన్ని మించి 'పెద్ది' ట్రైలర్ ఉంటుందని అంటున్నారు చిరంజీవి . రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందిన రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' . జాన్వీకపూర్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 18న ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఇప్పటికే 'పెద్ది' ట్రైలర్ వీక్షించిన చిరు తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. అంతేకాదు, ఒక డైలాగ్‌ను కూడా లీక్ చేశారు.''పెద్ది ట్రైలర్ చూశా. వావ్..! 3 నిమిషాలు.. ఫైర్ పవర్ ప్యాక్డ్ ట్రైలర్. చరణ్, బుచ్చి, రెహమాన్.. ఒక్కొక్కరూ తమ బెస్ట్ ఇచ్చారు. కలిసి మాత్రం రఫ్ఫాడించేశారు! ఎంత ఊహించుకున్నా దాన్ని మించి ఉంటుంది ఈ ట్రైలర్. ఎమోషన్.. ఎలివేషన్, మ్యాడ్‌నెస్, అన్నీ నెక్ట్స్ లెవల్‌లో ఉన్నాయి. అన్నట్లు చాలా రోజులైంది మీకు చిరు లీక్స్ ఇచ్చి.. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు... నేను పోరాడాను సారు..'. సారీ బుచ్చి బాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పా..' అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.క్రీడా నేపథ్య అంశాలతో ముడిపడిన పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా 'పెద్ది'ని బుచ్చి బాబు తీర్చిదిద్దారు. పూర్తిగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగనుంది. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదల చేసిన 'చికిరి' పాట, గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచాయి.



నార్త్ అమెరికాలో సరికొత్త రికార్డు దిశగా 'పెద్ది'

రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' చిత్రానికి సంబంధించిన నార్త్ అమెరికా ప్రీమియర్ బుకింగ్స్ ఇప్పటికే ఓపెన్ అయ్యాయి. బుకింగ్స్ ప్రారంభమైన నాటి నుంచే ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుంది. తాజాగా ఈ మూవీ యూనిట్ అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు నార్త్ అమెరికా ప్రీమియర్స్‌కు సంబంధించిన 10 వేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనుండగా, ప్రీమియర్ షోలను జూన్ 3న ప్రదర్శించనున్నారు. విడుదల తేదీకి ఇంకా సమయం ఉండటంతో పాటు, ఈ మూవీ ట్రైలర్ కూడా ఇంకా విడుదల కాలేదు. ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటే టికెట్ సేల్స్ మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఎవరితో మాట్లాడినా వార్త అవుతోంది..

కంటెంట్ క్రియేషన్‌పై కోహ్లీ అసహనం

విశ్వంభర, స్పోర్ట్స్ : ఐపీఎల్‌లో కంటెంట్ క్రియేషన్ కల్చర్ శ్రుతిమించుతోందని ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అసహనం వ్యక్తం చేశాడు. తమ చుట్టూ నిరంతరం కెమెరాల నిఘా ఉండటంతో స్వేచ్ఛగా మాట్లాడుకోలేకపోతున్నామన్నాడు. కంటెంట్ క్రియేషన్ కోసం ఫ్రాంఛైజీలు, బ్రాడ్‌కాస్టర్ చేస్తున్న తప్పులను విరాట్ తప్పుబట్టాడు. దీని వల్ల ఆటగాళ్లు అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లో కోహ్లీ అదరగొడుతున్నాడు. ఇటీవల కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ బాదాడు. తాజాగా మయాంతి లాంగర్ హోస్ట్‌గా వ్యవహరించిన 'ఆర్సీబీ పాడ్‌కాస్ట్'లో కోహ్లీ పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.''నాకు ఆటలో

ఉండే ఒత్తిడి అంటే ఎంతో ఇష్టం. నిజం చెప్పాలంటే దీన్ని తప్ప మరే ఒత్తిడిని ఇష్టపడను.

థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్‌కు సాత్విక్ - చిరాగ్ జోడీ

విశ్వంభర, స్పోర్ట్స్ : థాయ్‌లాండ్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీలో సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి జోడీ అదరగొట్టేస్తోంది. సెమీస్‌లో మలేషియా జోడీపై 1921, 22 20, 2116 తేడాతో సాత్విక్‌చిరాగ్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లారు. ఈ సీజన్‌లో ఇదే తొలి ఫైనల్ కావడం గమనార్హం. తొలి సెట్‌ను మలేషియా ఆటగాళ్లు గో జెఫీ నూర్ ఇజ్జుద్దీన్ 2119 తేడాతో సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకున్న భారత జోడీ రెండో సెట్‌ను 2220తో కైవసం చేసుకుంది. మ్యాచ్‌ను తేల్చే మూడో సెట్‌లో విజయం కోసం ఇరు జట్లూ తీవ్రంగా శ్రమించాయి. అయితే, భారత జోడీ దూకుడు ప్రదర్శించి 2116తో సెట్‌ను.. అలాగే మ్యాచ్‌ను గెలుచుకుంది. ఇటీవలే సాత్విక్ చిరాగ్ జోడీ థామస్ కప్‌లో పతకం సాధించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో తమను ఎవరూ పట్టించుకోలేదని ఇటీవల సాత్విక్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇప్పుడు మరోసారి థాయ్‌లాండ్ ఓపెన్‌లో అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నాడు.

పాకిస్థాన్ మహిళా క్రికెటర్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు

కరాచీ: పాకిస్థాన్ మహిళా జట్టు కెప్టెన్ ఫాతిమా సనా టీ20ల్లో ప్రపంచ రికార్డు సృష్టించింది. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 15 బంతుల్లోనే అర్ధ శతకం బాదింది. ఈ క్రమంలో రిచా ఘోష్, సోఫీ డివైన్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (18 బంతుల్లో) రికార్డును ఫాతిమా అధిగమించింది. 2022లో వార్విక్‌షైర్ తరపున మేరీ కెల్లీ, 2025 సూపర్ స్మాష్‌లో ఒటాగో తరపున లారా హారిస్ కూడా 15 బంతుల్లోనే సాధించడం గమనార్హం. అయితే, అంతర్జాతీయంగా మాత్రం ఫాతిమాదే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ. పాక్ తరపున ఇప్పటివరకు ఈ రికార్డు నిదాదార్ పేరిట ఉండేది. 2019లో దక్షిణాఫ్రికాపై ఆమె 20 బంతుల్లో ఈ రికార్డును సాధించింది. జింబాబ్వే మూడో టీ20లో పాక్ మొదట బ్యాటింగ్ చేసింది. 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో సనా క్రీజ్‌లోకి వచ్చింది. కుడ్జాయ్ చిగోరా (18వ ఓవర్) బౌలింగ్‌లో నాలుగు బౌండరీలు.. నోమ్వేలో సిబాండా వేసిన 19వ ఓవర్‌లో (4, 4, 6, 6, 4) బౌండరీలతో విరుచుకుపడింది. అనంతరం లక్ష్య ఛేదనలో జింబాబ్వే 90 పరుగులకే కుప్

కూలింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఫాతిమా సనా (62 నాటౌట్: 19 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) నిలిచింది. మూడు టీ20ల సిరీస్‌ను పాక్ 30తో కైవసం చేసుకుంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com